వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 02 డిసెంబర్ 2024

## రాయచోటి పట్టణంలోని 3,4,5 వార్డులలో విస్తృతంగా పర్యటించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, డిసెంబర్ 1ప్రభాత వార్త

రాయచోటి పట్టణంలోని 3,4,5 వార్డులలో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విస్తృతంగా పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులకు పట్టణంలోని మాసాపేట, కొత్తపేట గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గాలివీడులో 12.4 మిమీ వర్షపాతం

### - వెలిగల్లు జలాశయంలో 2.8762 టీఎంసీల నీటిమట్టం

గాలివీడు, డిసెంబర్ 1(ప్రభాతవార్త):
అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గాలివీడులో 12.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని ఏఎస్ఓ బాలరాజు తెలిపారు. వెలిగల్లు జలాశయం 4.64 టీఎంసీల సామర్థ్యం కాగా ప్రస్తుతం 2.8762 టీఎంసీల నీటినిల్వలు ఉన్నాయని డీఈఈ భాస్కర్‌బాబు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఔట్‌ఫ్లో, ఇన్‌ఫ్లో సాధారణంగా ఉన్నాయన్నారు. వర్షపాతం ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు నీటినిల్వలు గణనీయంగా పెరిగే అవకాశం లేకపోలేదని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం అల్పపీడనం కారణంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## పెంచిన కరెంటు ఛార్జీలు నూతన సంవత్సరం కానుక

### - ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి



జమ్మలమడుగు, డిసెంబరు 1, ప్రభాతవార్త: పెంచిన కరెంటు ఛార్జీలతో కూటమి ప్రభుత్వం ప్రజలకు నూతన సంవత్సరం కానుకగా ఇవ్వబోతున్నారని వైసీపీ ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి ప్రసంగించారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వ నాయకులు కరెంటు ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి నేటి నుంచి 2026 నవంబరు వరకు ప్రతి కుటుంబానికి ఒక యూనిట్‌పై 92 పైసలు పెంచడం జరిగిందన్నారు. రూ.9వేల కోట్ల రూపాయలు ప్రజలపై కూటమి ప్రభుత్వంలో ఉన్న అప్పులను చెప్పే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలిపిందని సంపద సృష్టించి ఇస్తామని చెప్పి మోసం చేయడమే కాక అదనపు భారం వేయడమేంటని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసేందుకు హామీలు ఇచ్చారన్నారు. కొత్త సంవత్సరం జనవరి నెలలో పెరిగిన బిల్లులు రానున్నాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం సంస్థ అయిన సెకితో ఒప్పందం ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరిగేలా జగన్ చేసుకున్నారని దానిని కూటమి ప్రభుత్వ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. నాడు సోలార్ ఉత్పత్తి సంస్థలతో 2400 మెగా వాట్లను ఒక యూనిట్ రూ.5.90కి టీడీపీ కొంటే సెకి ద్వారా జగన్ రూ.2.49కే కొన్నారన్నారు. ఫలితంగా ప్రతి ఏడాది జగన్ ప్రభుత్వంలో లక్ష కోట్లు రాష్ట్రానికి మేలు జరిగిందన్నారు. జగన్‌ను అరెస్టు చేస్తారని తప్పుడు ప్రచారం జరుగుతోంది అది అవాస్తవం దీనిని ఖండిస్తున్నామన్నారు. అనుభవం గల నేత చంద్రబాబు కూడా తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. చేనేతలకు ఉచిత విద్యుత్తు హామీ నెరవేరలేదన్నారు. పత్రికలు, మీడియాలు తప్పుడు ప్రచారం చేయవద్దన్నారు. ప్రజల విశ్వాసం మీడియా కోల్పోవద్దని సూచించారు. ఆదానితో జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా అగ్రిమెంట్ చేసుకోలేదని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేక ప్రజలను మభ్యపెట్టేలా ఇలా ఆరోపణలు చేయడం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పోచిమరెడ్డి వెంకటరమణారెడ్డి, వెంకటేష్, సుధీర్‌రెడ్డి, ఉప్పలపాటి యోబు తదితరులు పాల్గొన్నారు.

## ఫెంగల్ తుఫాన్‌తో పరవళ్లుతొక్కుతున్న గుంజన, పుల్లంగేరు



బోటు మీది పల్లె వద్ద పరవళ్ళు తోక్కుతున్న పుల్లంగేరు



కడప-రేణిగుంట జాతీయ రహదారిలో వాటర్ ఫాల్స్ చూస్తున్న పర్యాటకులు

- పలు గ్రామాలకు రాకపోకలు బంద్
- పింఛా ప్రాజెక్టు నేడు నిండే అవకాశం
- శేశాచలం అడవుల్లో గంగ గళగళలు
- కడప-రేణిగుంట జాతీయ రహదారిలో వాటర్ ఫాల్స్
- రైల్వే కోడూరులో అత్యధికంగా 16సెంటీ మీటర్ల వర్షం
- ఓబుళవారి పల్లె, కలికిరిలో 9సెంటీ మీటర్లు



పోలి చెరువులోకి వస్తున్న వరద నీరు

...ర్బన్, డిశంబర్ 01, ప్రభాతవార్త: ఫెంగల్ తుఫాన్ దెబ్బకు రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల్లో వాగులు, వంకలు, ఏర్లు పరవళ్ళ తొక్కుతున్నాయి. రెండు నియోజక వర్గాల్లో ఎక్కువ దూరం ప్రవహించే గుంజన ఏరు, పుల్లంగేరు పరవళ్ల తొక్కుతున్నాయి. శేషాచలం అడవుల్లో భారీ వర్షం కురవడంతో రైల్వే కోడూరు, ఓబుళవారి పల్లె, పుల్లంపేట, రాజంపేట, సుండుపల్లె మండలాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఆదివారం సాయంత్రం నాటికి రైల్వే కోడూరులో గుండాలేరు, కల్లేరుకు కూడ వరద రావడంతో గుంజన పొంగి ప్రవహిస్తోంది. దీనికి తోడు తిరుమలలోని పాప వినాశనం, గో గర్భం, ఆకాశ గంగ, కుమార ధార, పసుపు ధార డ్యాములు నిండటంతో అటవీ పరివాహక ప్రాంతాల్లోని వంకలు, వాగులు ద్వారా నీరు చేరుతోంది. పింఛా ప్రాజెక్టుకు 900క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ నాగేంద్ర నాయక్ 'వార్త'కు తెలిపారు. ఇదే వరద కొనసాగినా సోమవారం నాటికి ప్రాజెక్టు నిండి పోతుందని తెలిపారు. గుంజన నదీ ప్రవాహంతో బీపీఆర్ కండ్రిగకు వెళ్లే మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే పుల్లంపేట మండలంలో పీవీజి పల్లె వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గ్రామానికి వెళ్లే కాజ్ వే పై వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాజ్ వే కు ఇరువైపులా ఉన్న 4 గ్రామాలక రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే పుల్లంగేరుకు భారీ వరద రావడంతో జిల్లాలో అతి పెద్ద చెరువుల్లో ఒకటైన పోలి చెరువుకు కూడ వరద నీరు వచ్చి చేరుతోంది. రైల్వే కోడూరులో అత్యధికంగా 16సెం.మీ వర్షం, ఓబుళవారి పల్లె, కలికిరి మండలాల్లో 9సెం.మీ, పీలేరులో 7సెం.మీ వర్షపాతం నమోదైంది. జిల్లాలో లక్కిరెడ్డి పల్లెలో అతి తక్కువ 8.8మి.మీటర్ల వర్ృపాతం మాత్రమే నమోదైంది. కడప జిల్లాలో ఫెంగల్ తుఫాన్ ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు.

## విజయవంతంగా ముగిసిన కడప జిల్లా పోలీసు వార్షిక స్పోర్ట్స్‌మీట్-2024

### – ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన కడప సబ్ డివిజన్ జట్టు



కడప క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:

నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో 3 రోజులుగా నిర్వహించిన పోలీసు వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఆదివారం సాయంత్రం ముగింపు వేడుకల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత 3 రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన అన్ని క్రీడా పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఫైనల్ మ్యాచ్‌లను ఏఎస్పీ ఆసక్తిగా తిలకించారు. పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో వ్యక్తి ఛాంపియన్‌గా ట్రాఫిక్ పీఎస్ కానిస్టేబుల్ సతీషబాబు నిలిచారు. ఓవరాల్ ఛాంపియన్‌గా కడప సబ్ డివిజన్ జట్టు నిలిచింది. స్పోర్ట్స్ మీట్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు డీపీవో సిబ్బంది, అవుట్ సోర్సింగ్, క్లాస్‌ఫోర్ ఉద్యోగుల విభాగాల్లో పాల్గొని విజేతలుగానిలిచిన వారికి ఏఎస్పీ ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఏఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్పోర్ట్స్ మీట్ – 2024 ఒక పండగ వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగాయని సంతోషం వ్యక్తం చేశారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి రోజు చురుగ్గా విధులు నిర్వహించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని క్రీడాస్ఫూర్తిని వెల్లివిరిసేలా క్రీడాకారులు పోటీలో పాల్గొనడం అభినందనీయమన్నారు. స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు, సిబ్బందికి ఏఎస్పీ మెమెంటోలు అందజేసి అభినందించారు. ముగింపు సందర్భంగా బాణాసంచా వెలుగులు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు, ఏఆర్‌డీఎస్పీ మురళీధర్, కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు, పులివెందుల డీఎస్పీలు మురళీనాయక్, ప్రొద్దుటూరు డీఎస్పీ భక్తవత్సలం, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ రమాకాంత్, డీపీఓ ఏవో జ్యోతి, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, టైటస్, శివరాముడు, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీసు సిబ్బంది, పీఈటీ మాస్టర్లు పాల్గొన్నారు.

## పట్టపగలే రాజంపేట పట్టణంలో దోపిడి దొంగల బీభత్సం

### తలుపులు బద్దలు కొట్టేందుకు బండరాళ్లతో దాడి



రాజంపేట అర్బన్, డిశంబర్ 01, ప్రభాతవార్త: రాజంపేట పట్టణంలో దోపిడి దొంగలు చెలరేగిపోయారు. రాజంపేట పట్టణం ఎస్వీ నగర్, వైబిఎన్ పల్లె మధ్యలో ఉన్న మూడు ఇళ్లపై దోపిడి దొంగలు పడ్డారు. నలుగురు నిందితులు డ్రాయర్లతో దోపిడీలకు పాల్పడ్డారు. ఎవరూ ఇళ్లలో లేని విశయాన్ని ముందే పసిగట్టి దోచుకునేందుకు వెళ్లారు. ఎస్వీ నగర్‌లోని కొండూరు సుబ్బరాయుడు, చంద్రమ్మ ఇళ్లలో ప్రవేశించి దోచుకున్నారు. మరో ఇంటి తలుపులు రాకపోవడంతో పెద్ద బండరాయితో పట్టపగలే ఆదివారం ఉదయం 10:30గంటలకు బద్దలు కొట్టేందుకు నిందితులు ప్రయత్నించారు. సీసీ కెమెరాల్లో దుండగుల కదలికలు కనిపించాయి. అయితే పోలీసులకు సాయంత్రం 5గంటల వరకు కూడ ఈ సమాచారం తెలియకపోవడం విశేషం, ముఖ్యంగా పట్టణంలోని సామాజిక గ్రూపుల్లో దోపిడి దొంగల బీభత్సం గురించి సీసీ కెమెరాల్లోని వీడియో చక్కర్లు కొట్టినా కనీసం తెలుసుకునేందుకు కూడ ప్రయత్నించిన పాపాన పోలేదు. విలేకరుల సమావేశంలో ఈ విశయాన్ని కొందరు పాత్రికేయులు ప్రస్తావించిన తమకు తెలియదని చెప్పడం గమనార్హం.

## విద్యుత్ ఛార్జిల విషయంలో మాటతప్పిన చంద్రబాబు ప్రభుత్వం



వేంపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త : కరెంటు ఛార్జిల విషయంలో సీఎం చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పిందని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జిలు పెంచనే పెంచము అని, ఇంకా తగ్గిస్తామని చంద్రబాబు వాగ్దానం చేశారన్నారు. ప్రజలు మాటలు నమ్మి ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చాక సీఎం మాటతప్పారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చేది గోరంత, ప్రజల నుండి లాక్కునేది కొండంతలా తయారైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి సర్దుబాటు చార్జిలను ఉపసంమరించుకోవాలని, లేకపోతే విద్యుత్ వినియోగదారులు కూటమి ప్రభుత్వానిక షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తారన్నారు.

## రెక్కీలు నిర్వహించి చోరీలకు పాల్పడే నిందితుల అరెస్ట్

### 12.54లక్షలు రికవరి బ్యాంకుల వద్ద కాపు కాచి దోచుకునే నిందితుల అరెస్ట్



రాజంపేట అర్బన్, డిశంబర్ 01, ప్రభాతవార్త: బ్యాంకుల వద్ద కాపు కాచీ బంగారు, నగదు తీసుకువెళ్లే వారిని వెంబడించి దోచుకునే ఇద్దరు నిందితులను రాజంపేట సబ్ డివిజన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజంపేట డీఎస్పీ నాంపల్లి సుధాకర్ ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. గత నెలలో ఐడీబీఐ బ్యాంక్ వద్ద రాజంపేట పట్టణానికి చెందిన కొత్తవాండ్ల పల్లె శ్రీనివాసులు అనే వ్యక్తి ఐడీబీఐ బ్యాంక్ నుంచి బంగారు నగలను తీసుకొని వెళ్తున్నారు. శ్రీనివాసులును వెంబడించి మోటార్ బైక్‌పై వెళ్లి బంగారు నగలను దోచుకున్నారు. దీనిపై రాజంపేట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో రాజంపేట డీఎస్పీ సుధాకర్ దుండగులను పట్టుకునేందుకు టీం ను ఏర్పాటుచేశారు. పాత నేరస్థులపై నిఘా పెట్టారు. ఈ మేరకు నెల్లూరు జిల్లా బోగోలు మండలం కప్పరాళ్ల తిప్ప గ్రామానికి చెందిన పీట్ల మహేష్, శిరీష్ కుమార్‌లను చిట్వేలి రోడ్డులోని వేణుగోపాల స్వామి ఆలయం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి మూడు బంగారు కడియాలు, ఒక సాదా బంగారు చైన్, 3.10లక్షలు నగదు స్వాధీనం చేసున్నారు. నిందితులు నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై పలు దొంగతనం కేసులు ఉన్నాయని డీఎస్పీ తెలిపారు. అన్నమయ్య, చిత్తూరు, జిల్లాల్లో కేసులు నమోదైఉన్నట్లు తెలిపారు. 2014 నుంచి నిందితులు తప్పించుకొని తిరుగుతున్నారు. వీరిద్దరిని పట్టుకునేందుకు 2014లో చిత్తూరు పోలీసులు గ్రామానికి వెళ్లడంతో నిందితుల బంధువులు గ్రామస్థులు పోలీసులను అడ్డుకున్నారు. ఒక దశలో పోలీసులపై దాడికి పాల్పడటంతో పోలీసులు కాల్పులు కూడ జరిపారు. నిందితులను కోర్టుకు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ కేసును రాజంపేట అర్బన్ సీఐ కే.ఎల్లంరాజు, రైల్వేకోడూరు సీఐ పి.వెంకటేశ్వర్లు, రాజంపేట అర్బన్ ఎస్ఐ వి.లక్ష్మి ప్రసాద్ రెడ్డి, కె.రఘురాం, రాజంపేట అర్బన్ ఏఎస్ఐ వర్మ, ఖాసిం పీరాతో పాటు చిట్వేలి కానిస్టేబుల్లు రవిశంకర్, రెడ్డయ్యలు, నిందితులను పట్టేకునేందుకు బృందాలుగా విడిపోయి ఎట్టకేలకు పట్టుకున్నారు. నిందితులను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.

## ఆటోనగర్ కార్మికులక న్యాయం చేస్తాం

రైల్వే కోడూరు డిసెంబర్ 1 ప్రభాత వార్త.
ఆటోనగర్ కార్మికులకు న్యాయం చేస్తామని టిడిపి ఇన్చార్జి,అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ నందు ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముక్క రూపానంద రెడ్డి,ఏపీ ఖాదీ,గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఆటోనగర్ వర్క్ షాపు కార్మికులు గత 30 సంవత్సరములుగా స్థలం లీజుకు తీసుకొని పనిచేస్తూ జీవనం జరుపుకుంటున్నారని, మా ఆటోనగర్ కార్మికులకు న్యాయం జరగలేదని,కావున కూటమి ప్రభుత్వము ద్వారా ఆటోనగర్ కార్మికులపై చొరవచూపి ప్రభుత్వ అధికారులతో చర్చించి,ప్రభుత్వ భూములను పరిశీలించి,ఆటోనగర్ కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించి మమ్మల్ని ఆదుకోవాలని రూపానంద రెడ్డి,కేకే చౌదరికి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారిని గజమానులతో ఘనంగా సన్మానించారు.స్పందించిన ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ కార్మికులు ఇచ్చిన వినతి పత్రం పరిశీలించి,రైల్వేకోడూరు నియోజకవర్గ ఆటోనగర్ కార్మికులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కట్టా గుండయ్య నాయుడు,టీవీ రమణారెడ్డి,గడిగోట సుబ్బరాయుడు,తాతంశెట్టి నాగేంద్ర,మాజీ ఎంపీపీ తిరుపాల్ ,ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం లోకనాథం ఆచారి,ఉపాధ్యక్షులు గంగా ప్రసాద్,కార్యదర్శి మహబూబ్ బాషా,కోశాధికారులు ఎస్వీఎస్ మణి,జి గంగాధర్ కార్యవర్గ సభ్యులు ఎం చంటి,దాము,కృష్ణ,బాలాజీ,హరి,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## కోడూరులో అధిక వర్షం నిండిన చెరువులు తెగిన రహదారులు రాకపోకలకు ఇబ్బందులు

రైల్వే కోడూరు అర్బన్, డిసెంబర్ 01, ప్రభాత వార్త:
గత రెండు రోజుల నుంచి ఫంగల్ తుఫాను వల్ల కురుస్తున్న వర్షాలు అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరు మండలంలో అత్యధికంగా కురిశాయి గత రెండు రోజులుగా మండలంలో 45.8 మీ మీ నమోదయింది. ఈ వర్షానికిమండలంలోని వాగులు వంకలుఉధృతంగా ప్రవహించాయి.దీంతోగ్రామీణ ప్రాంతాలకు వెళ్లేరహదారులు తెగి ప్రజల రాకపోకలకుతీవ్ర ఇబ్బందులు కలిగించాయి.కొన్ని చెరువులు కూడాఈ విషయాన్నికిబాగా నిండాయి.అధికంగా పండ్ల తోటలు సాగు చేసే కోడూరు మండలంలోని రైతుల పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరి పంటలు నీట మునిగాయి.మండలంలోని మారుమూల ప్రాంతాలైన గంగరాజు పోడు నుండి కోడూరు కి వెళ్ళు దారి వర్షానికి దెబ్బతిని కొట్టుకుపోయింది. దీంతో ఆ ప్రాంతపు ప్రజలకు ఆదివారం ఉదయం నుంచిరాకపోకలు నిలిచిపోయాయి. ప్రతి ఏటాఅధికారులు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి నాసిరకంగా పనులు చేయడంతో రహదారులు, చెక్ డ్యామ్ తేలికపాటి వర్షాలకు కూడా తెగిపోవడం ఆనవాయితీగా మారింది. ఇప్పటికే ప్రజల సౌకర్యార్థం ఏటా ఏర్పాటు చేసే ఈ రహదారికి కొన్నేళ్లుగా కోట్ల రూపాయల ఖర్చు చేసినట్లే తెలుస్తుంది.వీటి పనులు చేపట్టే కాంట్రాక్టర్లు అధికారులు, దోచుకునినాసిరకంగా రోడ్లు వేయడంతో ప్రజాధనం దుర్వినియోగం కావడం కాకుండా ప్రతి ఏటాప్రజలకువర్షాలు వస్తేఈ రహదారి తెగిరాకపోకలకుతీవ్ర ఇబ్బందులకుగురిచేస్తుందిఈ ప్రాంతపు ప్రజలుపట్టణ కేంద్రమైన కోడూరుకు రావాలంటేఈ రహదారి మార్గంమరమ్మత్తులు చేసే వరకురావడం కష్టంగా ఉంటుంది.దీనిపట్లప్రత్యేక చర్యలు తీసుకునిశాశ్వతమైనరహదారి ఏర్పరిచిప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుతున్నారు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంజనేరు ఉదృతంగా ప్రవహిస్తుంది. చాలాచోట్ల ఆక్రమించిన కాలువలతో నీరు చేరక కొన్ని చెరువులు విలువలాడుతున్నాయి. సెట్టిగుంట,చెరువు కొత్తపల్లి చెరువు,ఉప్పరపల్లి చెరువు,రాజుల చెరువు నిండుకుండలా మారి కళకళలాడుతున్నాయి.



# పిస్టల్ ఎక్విప్మెంట్ మంజూరు చేయాలి..

**..మంత్రిని కోరిన ఏపీ ఎస్ పి డిసిఎల్ డిఈ ఆదినారాయణ..**



..చిన్నమండెం, డిసెంబర్ 1ప్రభాతవార్త:..

షూటర్స్ లో సౌత్ జోన్ నందు గోల్డ్ మోడల్ సాధించిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కు సంబంధించిన పిస్టల్ ఎక్విప్మెంట్ మంజూరు చేయించాలని ఏపీ ఎస్పీడీసీఎల్ డిఈ ఆదినారాయణ ఆదివారం చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి నివాసం నందు మంత్రివర్యులను కోరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుపైనే కాకుండా క్రీడలలో కూడా రానించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. షూటర్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన కడప విద్యామందిర్ పాఠశాలకు చెందిన మనస్విని, బౌల భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించాలని మంత్రివర్యులు వారికి సూచించారు. స్పోర్ట్స్ కు సంబంధించిన పిస్టల్ ఎక్విప్మెంట్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిల తండ్రి ఆదినారాయణకు మంత్రి తెలిపారు.

# బండెన్నస్వామిగుడి వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలి..

**..మంత్రిని కోరిన బండెన్నస్వామిగుడి పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి..**



..చిన్నమండెం, డిసెంబర్ 1ప్రభాతవార్త: బి కొత్తకోట మండలంలోని బీరంగి నుంచి బండెన్నస్వామిగుడి వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని ఆదివారం చిన్నమండెం మండలంలోని మంత్రి నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారిని బండెన్నస్వామిగుడి పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి కోరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... బండెన్నస్వామిగుడి వరకు సిసి రోడ్డు నిర్మించేందుకు తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్వామివారికి తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..

**..ప్రజాదర్బార్ లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..**



..చిన్నమండెం, డిసెంబర్ 1ప్రభాతవార్త:..

రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.....రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి భూ బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో ఎవరు కూడా భూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను మంత్రి స్వీకరించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు

# ఉచిత వైద్య శిబిరం పాల్గొన్న డిఎస్పి భక్తవత్సలం



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ ఒకటి ప్రభాతవార్త :పట్టణంలోని ముబారక్ షాది ఖానాలో వన్ టౌన్ ఏరియా వాసులకు సద్భావన సేవా సంఘం మరియు మన ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి భక్త వత్సలం మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో వైద్యుల సలహ మేరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు లోకేష్ కుమార్,శృతి,తోట శ్రీకాంత్,షమనాజ్,ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం,ఖాసిం ఉచితంగా వైద్య సేవలు అందించి తగు పరీక్షలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సద్భావన ఫౌండర్ సుబహాన్,గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి, అధ్యక్షులు అల్లా బకాష్,ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీజే సలీ,జాయింట్ సెక్రెటరీ నారాయణ స్వామి,జీకే హుస్సేన్,షరీఫ్,మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్. ఉపాధ్యక్షులు కింగ్ బాషా,నరసింహ,ట్రెజరర్ మెహమూద్,మార్కెట్ ఖాదర్ వలీ,యూసుఫ్,ఫరన్ పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా భగవద్గీత శ్లోకాల పోటీలు

రాజంపేట అర్బన్ , డిసెంబర్1 ప్రభాతవార్త

ఈనెల 11న గీతా జయంతిని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు రాజంపేటలో ఘనంగా జరిగాయి. పట్టణ పరిధిలోని మన్నూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీలకు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. 6, 7 తరగతుల విభాగంలో రాజంపేట బాలికోన్నత పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి శ్రావణ లక్ష్మి, అక్షర స్కూల్ కు చెందిన ఆరవ తరగతి విద్యార్థి ఎన్ సాయి యోషిత, రాజు స్కూలుకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి కె సాహితీలు వరుసగా మూడు బహుమతులు గెలుచుకున్నారు. 8, 9, 10 తరగతుల విభాగంలో చిట్వేలు మండలం తిమ్మయ్య గారిపల్లెకు చెందిన ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ 8వ తరగతి విద్యార్థి పి వన్యశ్రీ, రాజంపేట శ్రీ చైతన్యలో 9వ తరగతి చదువుతున్న శివ పార్వతి, రాయచోటికి చెందిన శ్రీ చైతన్య విద్యార్థి పి అన్వితలు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. సంపూర్ణ భగవద్గీత పోటీలలో రాయచోటికి చెందిన అన్విత, మదనపల్లి విజయదుర్గ పాఠశాలకు చెందిన ధన్వికలు ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, రాజంపేట ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణల ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.

# తంబళ్లపల్లెలో ఘనంగా జి శంకర్ జన్మదిన వేడుకలు.



తంబళ్లపల్లె డిసెంబరు 1. ప్రభాతవార్త ః తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు భారీ వర్షంలో సైతం తెలుగుదేశం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పురుషోత్తం బాబు, ముద్దలదొడ్డి వెంకటరెడ్డి, మాజీ మల్లయ్య కొండ చైర్మన్ గంగుల్ రెడ్డి,తెలుగు యువత మండల అధ్యక్షుడు గంగరాజు, గోపి దిన్ని హై స్కూల్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఘాట్ లో జి శంకర్ యాదవ్ చిత్రపటం ముందు భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, జి శంకర్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి పెద్దమండెం మండలం పార్టీ అధ్యక్షుడు బిల్డర్ రమణ, తెలుగు యువత నియోజకవర్గ నేత సుదర్శన్, స్థానిక నాయకులు ఎర్రసానిపల్లి సుధాకర్, రామచంద్రారెడ్డి, గోపి దిన్ని మాజీ సర్పంచ్ సుధాకర్, ఉపేందర్ రెడ్డి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రెడ్డెప్ప, హై స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, గట్టుమీద శంకర్ రెడ్డి, కన్నె మడుగు సోమశేఖర్, బాలకృష్ణారెడ్డి, సుభహాన్,శేఖర్, నాగభూషణం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ ః తంబళ్లపల్లె లో జి శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక రద్దు

కడప కలెక్టరేట్ డిసెంబర్ 01 ప్రభాత వార్త

నేడు సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ కారణంగా సోమవారం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశమున్నందున ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేశామన్నారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# హెచ్ఐవి పై ప్రజలు అందరూ అవగాహన కలిగి ఉండాలి



బద్వేల్ రూరల్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):

ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పై అవగాహన కలిగి ఉండి ఎయిడ్స్ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని , ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ ఏం. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని హెచ్ఐవి రహిత సమాజాన్ని సాధిద్దాం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై ర్యాలీలు మరియు సమావేశాలు నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండడమే సరైన నివారణ అని పలు సూచనలు చేశారు. అలాగే డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ మహేశ్వరరెడ్డి,డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ వ్యాధి రావడానికి గల కారణాలు తెలుపుతూ విస్తృంఖల శృంగారము, అనాగరిక అలవాట్లు మరియు హెచ్ఐవి ఎయిడ్స్ కలిగివున్న తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజీలు మరియు రక్త మార్పిడి వలనవ్యాప్తి చెందడం జరుగునని, కావున ప్రజల కు ఎయిడ్స్ పైనఅవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నమైనది, అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీలకు హెచ్.ఐ.వి టెస్టులుహెచ్. బి. ఏ జి స్ టెస్టులు చేయించాలని పేర్కొన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పాజిటివ్ కేసులను ఎ.ఆర్ టీ . సెంటర్ లో కౌన్సిలర్ దగ్గరకు పోయి కౌన్సిలింగ్ మరియు వైద్యము చేయించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నారని పేర్కొనడమైనది. హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, పోరుమామిళ్ల సబ్ యూనిట్ ఆఫీసర్ టీ.నరసింహారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళీకృష్ణ,అట్లూరు హెల్త్ సూపర్వైజర్ వి.శివరాం రెడ్డి కే. వెంకటమ్మలు పాల్గొని హెచ్.ఐ.వి ని గురించి చర్చిద్దాం సమాజాన్ని కాపాడుదాం,కలిసికట్టుగా పని చేద్దాం హెచ్ఐవి వ్యాప్తి అరికం సాధిద్దాం, సాధిద్దాం హెచ్ఐవి లేని సమాజాన్ని సాధిద్దాం, ఇచ్ఛిలవిడి శృంగారం హెచ్ఐవి ఎయిడ్స్ కి కారణము అని నినాదాలతో ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ, ప్రతిజ్ఞ చేయడమైనది, ఈ కార్యక్రమంలో తొట్టిగారిపల్లె, గోపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలైన సురేంద్ర నగర్,గాంధీనగర్,కోటవీధి మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ మురళీకృష్ణ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ వి జనార్ధన్ రావు, ఏ.ఎన్.ఎంస్, జి నాగలక్ష్మి ఆర్ లక్ష్మీదేవి జి గురమ్మ,.నారాయణమ్మ మొ ఖిఖిఖిఖిసి.హెచ్. ఓ రాధ. బి శ్రీనివాసులు ఐ సి టి ఎస్ కౌన్సిలర్ అడులోసెంట్ హెల్త్ కౌన్సిలర్ బి.భారతి లక్ష్మి సి బి కవిత గోపవరం,తొట్టిగారిపల్లి, సురేంద్ర నగర్, గాంధీనగర్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# పెంగాల్ తుఫానుతో విస్తృతంగా వర్షం.



చిట్వేలి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:

పెంగాల్ తుఫాను ప్రభావంతో చిట్వేలి మండల వ్యాప్తంగా విస్తృతంగా వర్షం కురుస్తుంది. చెరువులలో నూతన జలకల కనిపిస్తూ ఉంది. అతిపెద్ద చెరువయినా యల్లమరాజు చెరువుకు గుండాలకోన,శ్యామకోన వంకలు నుంచి పెద్ద ఎత్తున వర్షపు నీరు వచ్చి చేరుతుండడంతో 60 శాతం మేర నీరు చేకూరింది. మిగతా గ్రామాల చెరువులకు 30 శాతం నీరు చేకూరిందని స్థానికులు తెలిపారు. ఇటీవల వరి నాట్లు వేసిన రైతులు ఎడతెరిపిలేని వర్షం నీరు గట్లు కోతలతో ఆలోచనలో పడ్డారు. కాయలతో ఉన్న అరటి నేలకు ఒరిగే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఎక్కువ రోజులు నీరు నిలువ ఉండడంతో పసుపు పంటకు ప్రమాదం లేకపోలేదని సాగు రైతులు ఇబ్బందని తెలుపుతున్నారు. వర్షపాత నమోదును,తుపాను ప్రభావం ఇబ్బందులను లోతట్టు ప్రజలకు తెలపవలసిన అధికారులు నుంచి స్పందన కరువైందని ప్రజలు వాపోతున్నారు. విస్తృతంగా పర్యటించి రైతులకు సూచనలు, పంట నష్టాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు మిన్నకుంటున్నారన్న విమర్శలు వినబడుతున్నాయి.

## పొంగి పొర్లుతున్న ప్రాజెక్టుకు హారతి సర్పంచ్, వార్డు సభ్యులు



పీలేరు డిసెంబరు 01 ప్రభాతవార్త ః

వర్షపు నీటితో నిండి పొంగి పొర్లుతున్న ప్రాజెక్టుకు పీలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, వార్డు సభ్యులు జలహారతులు పట్టారు. పీలేరు మండలం, బాలంవారిపల్లి పంచాయతీ, గార్గేయనదిపై నిర్మించిన ప్రాజెక్టు వర్షపు నీటితో నిండి పొంగి పొర్లుతున్న సమాచారం అందిన వెంటనే ఆదివారం సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. నిండుకుండను తలపిస్తున్న ప్రాజెక్ట్ నీటికి హారతి పట్టి గంగాదేవికి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు విక్టరీ వెంకటరమణారెడ్డి, పరమేష్, పిక్కా రమణ, ఆబిద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బీడీ మహేష్ రెడ్డి, వాటర్ మెన్స్ వెంకటరామయ్య, ఓబులేసు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై అవగాహన డాక్టర్ నాగవేణి



పీలేరు డిసెంబర్ 01 ప్రభాతవార్త ః

ఎయిడ్స్ మహమ్మరిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అందరం భాద్యత వహిద్దాం ,అందుకు ఎయిడ్స్ డే ఒక వేదిక అని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి స్త్రీ వ్యాధుల నిపుణురాలు డా:నాగవేణిఅన్నారు.

ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్ సంస్థ, స్థానిక ఐ.సి.టీ.సి.విభాగము, తలుపుల,రేగల్లు పి.హెచ్.సి.లు ,ఐ. సి డి యస్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మొదలగు పీలేరు విభాగాల అధికారులు సిబ్బంది , అవగాహన, ప్రతిజ్ఞ , ర్యాలీ కార్యక్రమాలు సంయుక్తంగా నిర్వహించారు. నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదంతో నిర్వహిస్తున్న ఎయిడ్స్ డే సందర్భంగా డాక్టర్ నాగవేణి మాట్లాడుతూ, పూర్తి నివారనే లేని ఎయిడ్స్ అంతానికి పరిపూర్ణ చైతన్యముతో అందరూ భాద్యత తీసుకోవాలని, ఫలితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు,విరామం లేని చికిత్సలు తీసుకునే వారి సంఖ్య తో పాటు మెరుగైన జీవనశైలి వ్యాధిగ్రస్తుల్లో పెరగాలని, డాక్టర్ నాగవేణి పిలుపు నిచ్చారు. తర్వాత ఎయిడ్స్ వ్యాప్తి నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ,మరియు ఓ..యువతా మేలుకో ఎయిడ్స్ గూర్చి తెలుసుకో అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ ,మానవాహారం నిర్వహించడమైనది. కార్యక్రమంలో డాక్టర్:మునిరేఖ, సి.హెచ్.ఓ జయలక్ష్మి,హెచ్.ఇ, కొండయ్య,ఏ.పి.ఓ జవాహార్ బాషా,పర్యవేక్షకులు శ్రీను, చిన్నప్ప,స్వరూప,కోర్ సంస్థ స్టాఫ్ రాజమ్మ,సిబ్బంది,పి హెచ్ సి.తలుపుల మరియు రేగాళ్ల ఏ.యన్.యం.లు,యం.యల్. హెచ్.పి,సి.హెచ్.ఓ.లు,ఆశా కార్యకర్తలు.పాల్గొన్నారు.

# పుల్లంపేటలో వర్షం



పుల్లంపేట : డిసెంబర్ 01, ప్రభాత వార్త:

మండలంలో శనివారం ఉదయం నుంచి ఏకదాటిగా వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తున్న పుల్లంగేరు శనివారం సాయంత్రం వరకు సాగలేదు. ఈ వర్షానికి పుల్లంగేరువ స్తుందా రాదా అని పలువురు రైతులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఎన్నో మార్లు తుఫాన్లు వచ్చినా పుల్లం గేరు మాత్రం సాగలేదు. దాంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ తుఫాను తో అయినా వర్షం సమృద్ధిగా పడితే రైతులకు ఉపయోగపడుతుంది కానీ అలాకాకుండా పుల్లంగేరు సాగకపోతే మండలంలో పుల్లంగేరు పరివాహ ప్రాంతంలో కరువు ప్రాంతంగామిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికే బోరు బావుల్లో నీరు తగ్గిపోయి ఉద్యానవన పంటలు కాస్త దెబ్బతిన్న పరిస్థితుల్లో ఈ వర్షం కొంతవరకు ఊరట ఇచ్చిన దీర్ఘకాలికంగా పుల్లం గేరు రాకపోతే కరువు ప్రాంతంగా మిగిలిపోతుంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయినప్పుడు మండలంలోని బావికాడ పల్లె, తిప్పాయపల్లెపంచాయతీలో సమృద్ధిగా బోరు బావుల నుంచి నీరు లభించేది .ప్రస్తుతం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడం వల్ల ఈ ప్రాంతంలో కూడా కొంతవరకు బోరు బావుల్లో నీరు తగ్గిపోవడం జరుగుతుంది. దాంతో అక్కడ కూడా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పుల్లంగేరు కూడా ఈ సంవత్సరంప్రవహించకుంటే మండలం మొత్తం కరువు తో అల్లాడే పరిస్థితులుఉన్నాయనిరైతులు పేర్కొంటున్నారు. శనివారం రాత్రి ఆదివారం కూడా ఇదేవిధంగా వర్షం కురిస్తే పుల్లంగేరు ప్రవహిస్తుందేమో వేచి చూద్దాం.


# ప్రపంచ ఎయిడ్స్ డే ర్యాలీ



టి సుండుపల్లె, డిసెంబర్1, ప్రభాతవార్త:

మండలం లోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ మరియు అవగాహనా సదస్సు డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది కొన్ని వ్యాధుల సమూహం ఆని అది మన శరీరం లో వ్యాధినిరోధక శక్తి లోపింప జేసి అనేక జబ్బులకు ఆజ్యం పోస్తుంది అన్నారు. . ముఖ్యంగా కలుసిత సూదుల ద్వారా, రక్తం మార్పిడి వలన, మత్తు మందుల ద్వారా సురక్షితం కానీ లైంగిక సంపర్కం ద్వారా ఈ వ్యాధి ఒకరు నుండి ఒకరికి సంక్రమిస్తుందని తెలిపారు. ఎయిడ్స్ ఉన్న మహిళ గర్భ సమయం లో తల్లి నుండి బిడ్డకు ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు. మరి ముఖ్యంగా టీబీ ఉన్నవాళ్ళకు ఎయిడ్స్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కావున ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ముఖ్యంగా టీబీ ఉన్నవాళ్లు హివైస్ పరీక్ష చేయించుకోవాలన్నారు చేయించుకోవాలన్నారు ఒకవేళ వారికి ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తే టీబీ మరియు ఎయిడ్స్ మందులు వాడాలన్నారు. అలా వాడితే మరణాల రేటు. తగ్గించ వచ్చు అన్నారు. ఈ ఎయిడ్స్ డే రోజున " నా ఆరోగ్యం నా హక్కు" అని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఎంపీహెయో వీర నారాయణ హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ ఫార్మసిస్ట్ నాటేష్ , స్టాఫ్ నర్స్ హేమ లింక్ వర్కర్ ప్రసాద్ ఫనో రేణుక పాల్గొన్నారు.

# ఘనంగా నాగారాపమ్మ తల్లికి పూజలు



సుండుపల్లె, డిసెంబర్1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బండకాడ ఈడిగ పల్లెలో వెలసిన శ్రీ నాగారపమ్మ తల్లి భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి చెందింది. ఆదివారం వస్తే చాలు భక్తులతో గుడి ప్రాంగణమంతా కిటికిటలాడుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఆదివారం రోజున అమ్మవారికి ఘనంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయాన్నే పూజారులు అమ్మవారిని పూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ముఖ్యంగా సంతానం లేని మహిళలు ప్రత్యేకంగా సంతానం కోసం వరపడడం జరిగింది, అలాగే భక్తులు అమ్మవారికి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.

## రాజరాజేశ్వరి దేవి అలంకరణలో శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత.



లక్కిరెడ్డిపల్లె : డిసెంబర్ 01 ప్రభాతవార్త

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత అమ్మవారు ఆదివారం శ్రీ శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం ముగియడంతో ఆదివారం గంగమ్మ దేవాలయం కు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు , కళ్ళు , కోరలు సమర్పించారు. దాతల సహకారంతో అమ్మవారిని రాజరాజేశ్వరి దేవిగా చెల్లు వంశీయులు

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించిన వైద్యులు



లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 01 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం సి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలోఫర్ బేగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ నీలోఫర్ బేగం మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో వ్యాధులకు మందులు వచ్చినప్పటికీ ఇప్పటికి ఎయిడ్స్ కి మాత్రం ఇంత వరకు మందు రాలేదని , కానీ హెచ్.ఐ.వి.వైరస్ పెరుగుదలను అడ్డుకునేందుకు మాత్రమే మందులు ఉన్నాయన్నారు. ఎయిడ్స్ వ్యాధికి ముఖ్య మైనది మానసికంగా కొండంత ధైర్యం. మనిషి ఎంత ధైర్యంగా ఉంటే అన్ని ఎక్కువ సంవత్సరాలు జీవించవచ్చని అన్నారు. ప్రతీ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎయిడ్స్ అనే వ్యాధి ఎలా వస్తుంరాకుండాఎలాజాగ్రత్తపడాలి ఒకవేళ వస్తే హెచ్.ఐ. వి.వైరస్ పై ఎలా పోరాడాలో వివారిస్తుంటారు. అందులో భాగంగా ఈ సంవత్సరం హక్కుల మార్గాన్ని అనుసరించండి నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు మహేశ్వర్ , సుభాషిణి , జీవన్ కుమార్ , ల్యాబ్ టెక్నిషియన్ రాంప్రసాద్ , మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జరిగే ప్రజా దర్బార్ కు మంత్రి రాక...



లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 01 ప్రభాతవార్త


మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో సభా భవన ప్రాంగణంలో నేడు రోజు జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో జి.రెడ్డెయ్య , పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన , క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహిస్తారన్నారు. టీడీపీ మండల యువ నాయకులు మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులుతో సమీక్షలు నిర్వహించి సమస్యలపై చర్చలు జరిపి , అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో విన్నవించుకుంటే సమస్యను బట్టి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని , కావున మండల ప్రజలందరూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల యువ నాయకులు మదన్ మోహన్ , బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు , రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్ , కావలి ఆంజనేయులు , మసూద్ , ముక్త్యార్ , మల్లి , పక్కీరయ్య , అహమ్మద్ , వెంకట్రామిరెడ్డి , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి నివారణకు సమిష్టి కృషి చేయాలి

**మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి.**

తంబళ్లపల్లె డిసెంబరు 1 ప్రభాతవార్త ః హెచ్ఐవి మహమ్మారి ప్రాణాంతకమని దాని నివారణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సమిష్టి కృషి చేయాలని సిహెచ్సి మెడికల్ ఆఫీసర్ తేజస్వి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐసిటిసి ఆధ్వర్యంలో సిహెచ్సి, ఐసిటిసి, వైద్య సిబ్బంది ప్ల కార్డులు చేతపట్టి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ ఏడాది నా ఆరోగ్యం నాకు హక్కు నినాదంతో ఈ మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. హెచ్ఐవి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడమే కాక హెచ్ఐవి నిర్ధారణ అయితే వారికి ఉచితంగా ఏ ఆర్ టి మందులు అందిస్తున్నట్లు చెప్పారు. హెచ్ఐవి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రాంత్ రెడ్డి, ఐ సి టి సి కౌన్సిలర్ చంద్రమోహన్, ఎల్టి బాలాజీ, ఫార్మాసిస్ట్ లక్ష్మీపతి, నర్స్ మరియమ్మ, ఫోర్డ్ నరసింహులు, కృషి సంస్థ ఓ ఆర్ డబ్ల్యు సావిత్రి, రేఖ, ప్యారి, నాగరాణి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ ః హెచ్ఐవి పై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది.

## ఎయిడ్స్ గురించి తెలుసుకుందాం ఆరోగ్యంగా జీవిద్దాం.



మైదుకూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త:

మైదుకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐ సి టి సి వారు మరియు డిప్యూటీ డి ఎం, హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ అధ్యక్షతన స్థానిక హైస్కూల్ నుండి ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ర్యాలీని ఏఎన్ఎంఎస్ మరియు ఏ ఎస్ ఎం ఎ లు, ఎం పి హెచ్ ఓ లు, ఎయిడ్స్ పైన స్లోగన్ ఇస్తూ స్థానిక రాయలు కూడలి నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడి హెచ్ఐవి ఎయిడ్స్ పైన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. డాక్టర్ మల్లేష్ డిప్యూటీ డిఎం మాట్లాడుతూ హెచ్ఐవి పైన ప్రజల అవగాహన కలిగి ఆరోగ్యంగా జీవించాలని కోరారు. హెచ్ఐవి ఉన్నవారికి మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని దీనిని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, సైమన్, ప్రసాద్, గంగాధర్, ఏఎన్ఎంఎస్, అమీర్, రమణ, సురేంద్ర, సుజాత, రామసుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాము.

## డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య

రాయచోటి నవంబర్1 ప్రభాత వార్త




అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాల లో నిర్వహించిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ హెచ్.ఐ. వి.ఎయిడ్స్ వ్యాధి గురించి మాట్లాడుకున్నపుడే ప్రజల్లో హెచ్.ఐ. వి. ఎయిడ్స్ వ్యాధి పై చైతన్యం వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ ఎయిడ్స్ డే నినాదం "హక్కుల మార్గాన్ని అనుసరిద్దాం నా ఆరోగ్యం నా హక్కు " తో ముందు కెళ్లాలని అన్నారు. . జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 9 ఐ.సి.టి.సి.కేంద్రాల ద్వారా పరీక్షా సేవలు అందిస్తున్నామని మరియు వ్యాధిగ్రస్తులుకు ఏ.ఆర్.టి. కేంద్రాల ద్వారా జీవిత కాలము ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీ.అలీ హైదర్ మాట్లాడుతూ డిసెంబర్ 11వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాల లు,స్వయం సహాయక బృంద సభ్యులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అలాగే సామాజిక మద్యమలా ద్వారా విస్తృతంగా ప్రచారము అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మాట్లాడుతూ హెచ్ఐవి సంక్రమిత వ్యక్తితో సురక్షితం కానీ లైంగిక సంబందాలు వలన ,హెచ్ఐవి పాజిటివ్ తల్లి నుంచి ప్రసవ సమయంలో బిడ్డకు సంక్రమించవచ్చా అని తెలియజేశారు..హెచ్ఐవి ఇన్ఫెక్షన్ స్పర్శ ద్వారా,దోమ కాటు ద్వారా,వ్యాధిగ్రస్తులకు సేవలు చేయడము ద్వారా ,ఆహారము,దుస్తులు పంచుకోవడము,మరుగుదొడ్లు ఉపయోగించుకోవడము ద్వారా సంక్రమించదని తెలిపార. ఎన్. ఎస్.ఎస్ వారు విరివిగా అవగాహన, చైతన్య సమావేశాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేయాలన్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య, అదనపు డి.ఎమ్.హెచ్. ఓ.డాక్టర్ శైలజ, పి.సి.ఎస్.ఎస్.అధ్యక్షుడు చెన్నారెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కె.వి.ఎస్.నాయుడు,డైట్ ప్రిన్సిపాల్ శివ భాస్కర్, చైల్డ్ ఫండ్ ఇండియా ఏ.పి .సాక్స్ సి.పి. ఎమ్. అలీ హైదర్, రిసోర్స్ పర్సన్ అల్లవలి,ఏ. ఎస్.ఐ. సర్దార్,హెల్త్ ఎడ్యుకేటర్స్ మహమ్మద్ రఫీ,బలరామరాజు,సి.హెచ్.ఓ నారాయణ మరియు ఏ. ఎన్.ఎమ్ లు,అశా కార్యకర్తలు,స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది

## ఖాది గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కే కే కి ఘన సన్మానం

రైల్వే కోడూరు, అర్బన్,డిసెంబర్ 1, ప్రభాతవార:



రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి బోర్డు చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరిని ఆదివారం రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు ఘనంగాసన్మానించారు. చైర్మన్ పదవిపొందిన ఆయనను మొట్టమొదటిసారిగా రాజంపేట నియోజకవర్గనికి జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్, తెలుగుదేశం నాయకుడులక్ష్మి నారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేతతెలుగుదేశం నాయకుడు వెంకటరమణల ఆధ్వర్యంలో ఆయనకు గజమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాచైర్మన్ కేకే చౌదరి మాట్లాడుతూ మన రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పేట వేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రం నుంచిఇతర దేశాలకుఅత్యంత తెలివైనసైంటిస్టులుసాంకేతిక విద్య కలిగిన సాఫ్ట్వేర్లు వెళ్లకుండా ఇక్కడే పరిశ్రమలు ఏర్పాటు చేసి వారి విద్యతెలివితేటలను ఉపయోగించుకునేందుకు చూస్తున్నారన్నారు.ఇప్పటికే ఏపీ రాష్ట్రం నుంచి అధిక శాతం మంది తెలివైన సాఫ్ట్వేర్ ఉద్యోగులు అమెరికాలోనే ఉన్నారన్నారు. ఇలాంటి విదేశీవిద్యలకు, ఉద్యోగాలకు వెళ్లకుండా నిలువుదల చేసేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. తనపై బాధ్యతలంచి కేటాయించిన రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమలకు తగు న్యాయం చేసి ఉమ్మడి జిల్లాలైన కడప అన్నమయ్య లకు కూడా పరిశ్రమలు తెచ్చేందుకు మీ అందరి సహకారంతో తమ వంతు కృషి చేసి కేకే చౌదరిహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం నాయకులు సల్ల సుధాకర్ బాబు, ఉద్దండపు సుధాకర్, జనసేన నాయకుడు అబ్బిగారి గోపాల్ తో పాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎం. భాస్కర్ రాజు

వీరబల్లి, డిసెంబర్01, ప్రభాతవార్త :




మండలంలోని తాటిగుంటపల్లి గ్రామపంచాయతీలో టిడిపి యువ నాయకుడు భాస్కర్ రాజు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని బలహీన వర్గాలు, ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వితంతువులు, వికలాంగులు, మరియు ఇతరులు గౌరవంతో కూడిన జీవనాన్ని కలిగి ఉండేలా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, కష్టమైన ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ, వారి పింఛన్లను పెంచే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు దస్తగిరి సాహెబ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, దుర్గం ఆంజనేయులు, వీరబల్లి ఆంజనేయులు మైనార్టీ యువ నాయకులు ఎస్ షబ్బీర్, తెదేపా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, వెంకట్రామిరెడ్డి,వీరాంజనేయులు, రామచంద్ర, సాలిమేని వెంకటయ్య, బాయప్ప, రాచకొండ, రెడ్డి భాష, ఆమూరి ఆనంద్, యువ నాయకులు. యువ నాయకులు ,. మహేష్, మధుసూదన్ రాజు, అవినాష్ రాజు, రాజశేఖర పలువురు నాయకులు కార్యకర్తలు మరియు సచివాలయ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# 4న అయ్యప్ప స్వామి పడిపూజ


మదనపల్లె, డిసెంబర్ ఒకటి ప్రభాతవార్త :



అయ్యప్ప దేవస్థానం లో మనోజ్ తంత్రి ఆధ్వర్యంలో ఈనెల నాలుగున అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కేరళ తంత్రి ఆధ్వర్యంలో 3 తేదీ భగవతి సేవా, నాలుగో తేదీ ఉదయం గణపతి హోమం, కలశాభిషేకం, సాయంత్రం 6 గంటలకు పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తామన్నారు. కేరళలో శబరిమల తరహాలోని రెండో శబరిమల గా పేరు పొందిన మదనపల్లి అయ్యప్ప దేవస్థానాన్ని కేరళ అయ్యప్ప దేవస్థానంలో తాంత్రికల్లే అయ్యప్ప దేవస్థాన విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈ భగవతి సేవ, పడిపూజ మహోత్సవం కేరళలో చూడాలంటే ఖర్చుతో కూడుకున్నదని. కానీ మదనపల్లిలో మహిళలు కూడా చూసే భాగ్యము లభిస్తున్నదని తెలిపారు కనుక ప్రతి ఒక్కరు పడిపూజ మహోత్సవములోపాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ తెలిపారు. కార్యక్రమంలో జర్మన్ రాజు, భగవాన్, హేమంత్, కేశవ, పోస్ట్ ఆఫీస్ రమణ, అమర, శివ మూర్తి, వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 1ప్రభాత వార్త :



సర్వో దయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పట్టణంలోని శాస్త్రినగర్ నందు ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ శాసన మండలి సభ్యుడు డాక్టర్ బచ్చల పుల్లయ్య పాల్గొని ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎయిడ్స్ వ్యాదిగ్రాస్తులను చిన్న చూపుచూడక ఆదరించాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ బద్వేలి శివప్రసాదరెడ్డి మాట్లాడుతు హక్కుల మార్గాన్ని అనుసరిచండి నా ఆరోగ్యం నా హక్కు అను తీమ్ తో ఈ సంవత్సరం అవగాహన కార్యక్రమా లు జరుపడం జరిగింది. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు వాటినివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు అనే దాని పట్ల అవగాహన కల్పించారు.. అనంతరం పురవీధుల గుండా ర్యాలీ తిరిగారు. ఈ కార్యక్రమం లో డీపీఎంవో శివ శంకరయ్య, మాధవరెడ్డి, షిర్డ్స్ సొసైటీ ప్రసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి, కార్యదర్సి చెన్నమ్మ సభ్యులు రమణమ్మ, గంగభవాని, రెబకా పాల్గొన్నారు.

# పెంగల్ తుఫాన్ తో రైతుల్లో ఆందోళన

రామసముద్రం డిసెంబర్ 1 ప్రభాతవార్త



బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం తో గత మూడు రోజులుగా మండలం లో కురుస్తున్న వర్షాల కు రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతున్నది వాయుగుండం ప్రభావం తో గత మూడురోజులు గా తుంపర వర్షం కురుస్తున్నది. వాతావరణం మబ్బుగా ఉండటం తో ఈవర్షం వల్ల కొత్తిమీరి, కోసు, వరి, టమోటా పంటలు దెబ్బ తినే అవకాశం ఉందని రైతులు తెలిపారు. ఇలాగే వర్షం పడితే వరి పంట నేలవారి పోతుందన్నారు. వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుత పరిస్థితుల వల్ల జాగ్రత్తగా ఉండాలని వరి కోతలు 2,3రోజులు వాయిదా వేసుకోవాలని పొలాల్లో నీటి నిల్వ ఉండ కుండా చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు, సలహాలు అందజేస్తామని పేర్కొన్నారు. తుఫాన్ కారణంగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి మూగ జీవాలు అర్తనాదాలు కలిసివేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గొర్రెలు, మేకలు, పాడిఆవులు ఆకలితో అలమటిస్తున్నాయి. వర్షానికి పశువుల పోషణ కు రైతులకు భారంగా మారింది. పశువుల మేతల తెంచుకోవాలన్నా వర్షంపడుతూ ఉండడంతో రైతులు అవస్థలుపడుతున్నారు. విద్యుత్ అధికారులు డి ఈ ఈ వై హరికుమార్, ఏ ఈ మస్తాన్ వల్లి మాట్లాడు తూ ఈ తుఫాన్ వల్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొలం దగ్గర ఉన్న కరెంట్ స్థంబాలను,స్టాటర్ లను ముట్టుకోరాదని ముఖ్యం గా చిన్న పిల్లలు విద్యుత్ స్థంబాలు ముట్టుకోరాదన్నారు.ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడిన స్థంబాలు నేల రాలిన మాకు వెంటనే తెలపాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.దూర ప్రాంతాలకు వెళ్లే వారు వాయిదా వేసుకోవాలని మండల అధికారులు తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఉత్తమ ఎన్సీసీ సంస్థగా మిట్స్ కళాశాల

కురబలకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ ( ఎం ఐ టి ఎస్ ) కు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఉత్తమ యెన్.సి.సి సంస్థ (సీనియర్ డివిజన్/సీనియర్ వింగ్) గా గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. 8 సంవత్సరాలుగా నేషనల్ క్యాడెట్ కార్ప్స్ కార్యకలాపాల ద్వారా క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వం మరియు సమాజ సేవను పెంపొందించడానికి ఇన్స్టిట్యూట్ యొక్క నిబద్ధతకు ఈ అవార్డు లభించిందన్నారు. శిక్షణ, సామాజిక సేవా కార్యకలాపాలలో మిట్స్ ఎన్సీసీ యూనిట్ యొక్క అసాధారణ పనితీరు మరియు రాష్ట్ర మరియు జాతీయస్థాయి ఈవెంట్‌లలో దాని క్యాడెట్‌ల స్థిరమైన విజయాలను ఈ అవార్డుతో సాధ్యమైందన్నారు. ఎన్సీసీ లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్ యొక్క మార్గదర్శకత్వంలో, మిట్స్ విజయవంతంగా ఎన్సీసీ యొక్క విలువలు మరియు స్ఫూర్తికి ఉదాహరణగా నిలిచే యువ క్యాడెట్‌లను తయారు చేయటం జరిగిందన్నారు. హైదరాబాద్ లోని ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ ఎన్సీసీ డైరెక్టరేట్ లో ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన అన్నారు. ఈ గుర్తింపు మా ఎన్సీసీ క్యాడెట్‌లు మరియు బోధకుల కృషి మరియు నిబద్ధతకు నిదర్శనం అన్నారు. 35 ఆంధ్రా బెటాలియన్, చిత్తూరు, మిట్స్ ఎన్సీసీ యూనిట్‌కు నిరంతర మద్దతు, మార్గదర్శకత్వం అందించడంలో కీలకపాత్ర పోషిస్తోంది అని, ఈ విశేషమైన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్లు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 1 ప్రతిభ కలిగిన రెడ్డి విద్యార్థులకు ఆదివారం ప్రొద్దుటూరు రెడ్డి సేవాసంఘం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్కాలర్షిప్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం స్థానిక రెడ్ల కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించడం ఆనందకరమన్నారు. ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం వలన వచ్చే సంవత్సరం మరింత మంది విద్యార్థులు ఏకాగ్రతతో చదివే అవకాశం వుంటుందని వివరించారు. ఇటువంటి కార్యక్రమానికి దాతలు సహకరించడం ఆనందకరమన్నారు. మొత్తం 58 మంది విద్యార్థులకు దాదాపు 7,65,000 రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డి, ఉపాధ్యక్షులు డి రామిరెడ్డి, శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ వైవి రామమునిరెడ్డి, సభ్యులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, రిలయన్స్ మాధవ రెడ్డి , సెట్ గురువి రెడ్డి,అట్ల నరసింహారెడ్డి, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు ఇచ్చిన దాతలను రెడ్డి సేవా సంఘం ఘనంగా సన్మానించింది.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి

### ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్.వర్కర్స్ యూనియన్

పీలేరు డిసెంబర్ 01 ప్రభాతవార్త ః



పీలేరు నియోజక కార్మికులు తరపున
పీలేరు మేజర్ గ్రామపంచాయతీ కలికిరి . వాయల్పాడు. గుర్రంకొండ కలకడ.పరిధిలో అన్నమయ్య జిల్లాలో కూడా. జోరు వానలో కూడా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న. పార్సిద్ధి కార్మికుల కష్టాలను చూసి పీలేరు శాసనసభ్యులు శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారు స్పందించి జిల్లాలో గ్రామపంచాయతీ కార్మిక సమస్యలకు పరిష్కారం కొరకు మేమందర మీకు.విజ్ఞప్తి పంచాయతీలలోపారిశుద్ధ్య కార్మికులుగాఎస్సీ .ఎస్టీ .బీసీ .కులం మనకు చెందిన మాకు ఉద్యోగం భద్రత కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్నపారిశుద్ధ కార్మికులుగా కనీస వేతనాల అమలుకు నోచుకోకుండా. పనిచేస్తున్న కార్మికులు.ప్రజల ప్రాణాల కాపాడడం కోసం నా ప్రాణాల పణంగా పెట్టి ప్రజలకోసం నిరంతరం గా పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు గా పనిచేస్తూ మాకు.ఉద్యోగ భద్రత కోసం గత ప్రభుత్వాల చుట్టూ తిరుగుతున్న సంవత్సరాల కొద్దీ తిరుగుతున్న మా సమస్యలు పరిష్కారం కాలేదు. కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మా సమస్యలు పరిష్కారం కోసం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం కృషిచేసి కార్మికులను ఆదుకోవాలని, కనీస వేతనాలు అమలు చేయాలని చిత్తూరు జిల్లాలో కార్మికులకు హైకోర్టు ఆర్డర్ ఇచ్చియున్నారు హైకోర్టు ఆర్డర్ నుఇంప్లిమెంట్ చేయాలని మీ ద్వారా అయినా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఉద్యోగ భద్రత కోసం మా కష్టాలు తెలిసిన శాసనసభ్యులుగా మీరు కార్మికులను ఆదుకోవాలని పీలేరు నియోజకవర్గ కార్మికులందరూ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



చిట్వేలి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:

పెంగాల్ తుఫాన్ నేపథ్యంలో చిట్వేలి గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఉప సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం తాను మాట్లాడుతూ శనివారం మొదలు సోమవారం వరకు మూడు రోజులు పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నందున లోతట్టు ప్రాంతాలైన తోపు వీధి, బ్రాహ్మణ వీధి, గాజుల వీధి, కొత్త బస్టాండు, మరియు పాత చిట్వేలి గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలియపరిచారు. గ్రామ ప్రజలు ఏ సమస్య ఉన్నా వెంటనే సమాచారం అందిస్తే అందరికి అందుబాటులో ఉంటానని ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు.

### కురబలకోట మండలం అంగళ్లు బ్రిడ్జి వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై రాష్ట్ర రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి

రాయచోటి, డిసెంబర్ 1ప్రభాత వార్త



అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం, అంగళ్లు బ్రిడ్జి వద్ద ఆదివారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదంపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి... బస్సు ప్రమాదానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన ప్రయాణీకులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. గాయపడిన వారిని ఆదుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## అయ్యప్పమాల పరమ పవిత్రమైంది ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

అయ్యప్పమాల పరమ పవిత్రమైందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా జెసిబి వేణు కుటుంబ సభ్యులు అయ్యప్ప మాలదారులకు భోజన వసతి కల్పించారు. అయ్యప్ప మాలదారులు 41 రోజులపాటు కఠోరమైన దీక్షతో ఉండి శబరిమలైలోని అయ్యప్ప ఆలయంలో ఇరుముడులు చెల్లిస్తారన్నారు. అదేవిధంగా మదనపల్లి పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయంలో నిరంతరం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని,అయ్యప్ప స్వాములకు మూడు పూటలా భిక్ష ఏర్పాటు చేస్తున్నారని,ఇది శుభపరిణామమన్నారు. ఇంత పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి పురుషోత్తం,విజయలక్ష్మి ఫర్నిచర్స్ భాస్కర్,రైస్ మిల్ శశికుమార్,రాజ్ భవన్ రాజా,చిప్పిలి చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని పరిమళింపచేసేలా హెల్పింగ్ మైండ్స్ సేవలు.

## రెండు అనాధ మృతదేహాలకు దహన సంస్కారాలు.



మదనపల్లెక్రైం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :


రెండు అనాధ మృత దేహాలకు హెల్పింగ్ మైండ్ సభ్యులు దాన సంస్కారాలు చేసి మానవత్వాన్ని పరిమళింప చేశారు. రెండు అనాధ శవాలకు దహన సంస్కరాల కోసం వారి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మదనపల్లి టూ టౌన్ పోలీసులు హెల్పింగ్ మైండ్స్ బృందాన్ని సంప్రదించారు. దీంతో హెల్పింగ్ మైండ్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్ ఆధ్వర్యంలో రెండు అనాధ మృతదేహాలకు దహన సంస్కరాలు హిందు సాంప్రదాయ బద్దంగా,హిందు స్మశాన వాటికలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎవరు లేని వారికి తమ సంస్థ ముందుకు వచ్చి అనాధ మృతదేహాలను వారి వారి మత సాంప్రదాయ బద్దంగా తమ సంస్థ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో 917 కరోనా మృతదేహాల అంత్యక్రియలు, వందలాది అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించటం, ఫుడ్ బ్యాంక్, సానిటరీ ప్యాడ్ బ్యాంక్, ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్, రక్తదాన శిబిరాలు, క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు పంపిణీ ఇలా పలు సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, ముఫీ, జైనుల్లా, గౌస్, అర్బాజ్, అంబులెన్స్ కమ్మల రఘు,సూరి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కుంటి గంగమ్మ దేవి ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన కార్యక్రమం

రామసముద్రం,డిసెంబర్1 ప్రభాతవార్త

రామసముద్రం మండలం కాపల్లి హరిజనవాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయం నందు మంగళవారం నుండి బుధవారం వరకు శ్రీ కుంటి గంగమ్మ దేవి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో జరుగుతున్నదని తెలియజేశారు ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 6:00 నుండి గణపతి పూజ, పుణ్యాహావచనం, రక్షాబంధనం, గంగపూజ, కలశారాధన, జలదివాసం, దాన్యాదివాసం, పుష్పాదివాసం, నవగ్రహ హోమం, దుర్గాహోమం, కళాహోమం, మహా మంగళహారతి బుధవారం 6 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనం, కలశ పూజ, దుర్గాప్రాణప్రతిష్ట హోమం, పూర్ణాహుతి,9గంటలకుఅభిషేకం,మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం వంటి దైవ కార్యక్రమము జరుగుతున్నవి. కావున భక్తులందరూ విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు..

### అర్హత ఉన్న పేదలు రేషన్ కార్డులు, పింఛన్లు కోసం దరఖాస్తు చేసుకోండి..



జఘన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, టిడిపి నాయకులు పందిటి డేవిడ్..

రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పేదలకు కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరూ ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని. జఘన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, టిడిపి నాయకులు పందిటి డేవిడ్ అన్నారు. ఆదివారం కడపలో మీడియాతో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని సీఎం నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 5 నెలలకే అర్హులైన పేదలికి కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుంది అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక కొత్త రేషన్ కార్డు, ఒక కొత్త పింఛన్ కాని మంజూరు చేసిన దాఖలాలు లేవు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకుని కార్డులు రాని వారికి కూడా ఈ కూటమి ప్రభుత్వం లో మంజూరు చేస్తాము అని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు పింఛన్లకు రేపటి(డిసెంబర్ 2) నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది అని అన్నారు. సంక్రాంతి కానుకగా అర్హులకు జనవరిలో కొత్త కార్డులు మంజూరు చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో, ఉన్న రేషన్ కార్డులపైన జగన్ మోహన్ రెడ్డి ఫోటో వేసి కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ము ఖర్చు చేశారని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వంలో వచ్చే కొత్త కార్డులపై పాలకుల పేరు లేకుండా రాజముద్రతో జారీ చేస్తుంది అని తెలిపారు

## ప్రతిభ కలిగిన రెడ్డి విద్యార్థులకు స్కాలర్షిప్ ల పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ ఒకటి ప్రభాత వార్త :



ప్రతిభ కలిగిన రెడ్డి విద్యార్థులకు ఆదివారం ప్రొద్దుటూరు రెడ్డి సేవాసంఘం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్కాలర్షిప్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం స్థానిక రెడ్ల కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించడం ఆనందకరమన్నారు. ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం వలన వచ్చే సంవత్సరం మరింత మంది విద్యార్థులు ఏకాగ్రతతో చదివే అవకాశం వుంటుందని వివరించారు. ఇటువంటి కార్యక్రమానికి దాతలు సహకరించడం ఆనందకరమన్నారు. మొత్తం 58 మంది విద్యార్థులకు దాదాపు 7,65,000 రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డి, ఉపాధ్యక్షులు డి రామిరెడ్డి, శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ వైవి రామమునిరెడ్డి, సభ్యులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, రిలయన్స్ మాధవ రెడ్డి , సెట్ గురువి రెడ్డి,అట్ల నరసింహారెడ్డి, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు ఇచ్చిన దాతలను రెడ్డి సేవా సంఘం ఘనంగా సన్మానించింది.

### నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం).

### మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం దొరకని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంకు రాగలరు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, డిసెంబర్ 01ప్రభాత వార్త

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 02న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

## 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి




బద్వేలు లీగల్, డిశంబరు 01 ప్రభాతవార్త : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు కడప జిల్లాలోని అన్ని న్యాయ స్థానాల పరిధిలోఈనెల14వ తారీఖు ఉదయం 10-30 గంటలు మొదలు సాయంత్రం 5-30 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని, ఈ అవకాశాన్ని యావన్మంది కక్షిదారులు వినియోగించుకోవాలని శనివారం జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సమావేశంలో బద్వేలు బార్ అసోసియేషన్ న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగామాజిఎమ్మెల్యే జిశంకర్ జన్మదినవేడకలు




పెద్దమండ్యం డిసెంబర్ 1 ప్రభాతవార్త తంబళ్ళపల్లె టిడిపిమాజిఎమ్మెల్యే జిశంకర్‌యాదవ్ జన్మదినవేడుకలనుఆదివారం మండలటిడిపి అద్యక్ష్యుడు జిట్టావెంకటరమణఆద్వర్యంలోఘనంగా జరుపుకున్నారు. చంద్రబాబు న్యాకత్వం, పవన్ కళ్యాణ్, లోకేష్ లన్యాయకత్వంవర్దిల్లాలని నినాదాలుచేశారు. జయ్‌శంకరన్న ఇలాంటిపుట్టినరోజులు మరిన్నిజరుపుకొని ఆయురారోగ్యాలతో వర్దిల్లాలనిజిశంకర్‌యాదవ్ తిరిగితెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ గాతిరిగి బాద్యతలుచేపట్టేరోజుత్వరలోవుందని జోస్యంచెప్పారు. ఈకార్యక్రమంలో మండలటిడిపి నాయకులు నారశ్రీనివాసులు, రాజేష్‌యాదవ్, మాజిసర్పంచులు రఘునాథ, నటరాజునాయడివేంకటరమణ, విశ్వనాథరెడ్డి, చౌడప్ప, జనసేననాయకులు, అష్రాప్, నాగూర్‌వల్లి, ధనుజయ్‌రెడ్డి, మహబూబ్‌బాషా, తిమ్మయ్య, చిన్నరెడ్డిబాషా, సాహెబ్‌పీర్, తదితరకూటమి నాయకులు పాల్గొన్నారు,

# పొంగి పొర్లుతున్న వాగులు..

## - ఎడతెరిపి లేకుండా వర్షాలు - ఆనందంలో రైతులు





ఓబులవారిపల్లి, డిసెంబరు 1, ప్రభాతవార్త: పెంగల్ తుపాను పుణ్యమా అని రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పలు చోట్ల వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఓబులవారిపల్లి మండలంలోని వై.కోట జిల్లేడు మడక, ఎర్రకాలువ వంకలు రైల్వేకోడూరులోని వాడేకోన, గుంజినీ నది, మాదారపోడు చెరువు ఏరు, పుల్లంపేట పుల్లంగేరు చెరువు తదితర ప్రాంతాల్లో రాత్రి, పగలు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఏర్లు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తగ్గుముఖం పడుతున్నాయన్న తరుణంలో పెంగల్ తుపాను పుణ్యమా అంటూ భారీ వర్షాలు కురవడంతో వాగులు, వంకలు నిండాయి. కరవు నుంచి రైతులు తేరుకున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఈ వర్షాలు అటు ప్రజలకు ఇటు రైతులకు ఎంతో మేలు చేపడుతున్నాయని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఎయిడ్స్‌డేపై అవగాహన సదస్సు




కలికిరి, డిసెంబరు 1, ప్రభాతవార్త: పీలేరు నియోజకవర్గం ఎస్.డబ్ల్యూఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కలికిరలో ఆర్ఆర్‌సీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఎయిడ్స్ అన్నది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధని అలాంటి వ్యాధులకు దూరంగా ఉంటూ ఎయిడ్స్/హెచ్ఐవీ రహిత సమాజం కోసం ప్రతి యువత కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎల్.అంజలీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్‌సీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.ఎస్.గులాబ్ జాన్, కె.మాధవి, ఉదయ, లిఖిత, జి.మాధవి, హాజీరా, శైలజ, కీర్తి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## వర్షం సైతం లెక్కచేయకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నేతలు



సిద్దవటం, డిసెంబరు 1, ప్రభాతవార్త:
సిద్దవటం మండలం కనుమలోపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం వర్షం సైతం లెక్కచేయకుండా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం తెదేపా నేత చెంచయ్య నాయుడు మాట్లాడుతూ తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యాం ఆదేశాలతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని వర్షం సైతం లెక్కచేయకుండా స్వచ్ఛందంగా నమోదు చేయించుకుంటున్నారని పార్టీపై ఉన్న అభిమానం చూస్తూ ఉంటే ప్రజలు రోజు రోజుకు రెట్టింపు అవుతోందని గ్రామాల అభివృద్ధి మా పార్టీతో సాధ్యమని ఆయన అన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే బాధ్యత మా సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రతి ఇంటికి అమలవుతోందని ప్రజలు ఆశిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, బాలినేని సుబ్బరాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర ఉన్న దిగుబడి లేని మినుములు



దువ్వూరు, డిశంబర్ 01, ప్రభాతవార్త: మండల పరిధిలో సాగు చేసిన మినుము పంట ప్రస్తుతం దిగుబడులు వస్తున్నాయి. దువ్వూరు మండలంలో సుమారు 3వేల ఎకరాల్లో దువ్వూరు, మూడిళ్ల పల్లె, గుడిపాడు, తదితర గ్రామాల్లో మినుము పంటను సాగుచేశారు. మొదట్లో వర్షాలు తక్కువ కావడంతో మినుము పంట ఒక మోస్తారుగా ఉండి దిగుబడి వస్తుందని మినుము రైతులు ఆశించారు. అయితే ప్రస్తుతం దిగుబడి వచ్చే సమయంలో గత వారం రోజులుగా వాతావరణ మార్పులతో పూర్తిగా దిగుబడి తగ్గిపోయిందని మినుము రైతులు వాపోయారు. ఎకరాకు కేవలం రెండు, మూడు క్వింటాల్లు మాత్రమే దిగుబడి వస్తుందని తెలిపారు. ఎకరాకు సుమారు 40వేల రూపాయలు ఖర్చు చేశామని ప్రస్తుత దిగుబడిని చూస్తే 20వేలు మాత్రమే వస్తుందన్నారు. ప్రస్తుతం మినుములకు ఒక మోస్తరుగా ధర ఉంది. క్వింటాలు 8400రూపాయలతో రైతుల వద్ద నుండి వ్యాపారస్థులు కొనుగోలు చేస్తున్నారు. దిగుబడి తక్కువగా రావడంతో ధర ఉన్న రైతులకు ఉపయోగకరం లేనిదిగా భావించవచ్చు. ప్రస్తుత దిగుబడులు ఇలాగే కొనసాగితే మినుము రైతులు నష్టాల పాలు అవుతారని చెప్పవచ్చు.

## రోడ్డుపై వాహనాలు పెడితే చర్యలు తప్పవు

## :అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ

బద్వేలు అర్బన్, డిసెంబర్01 ప్రభాతవార్త :
వాహనదారులు రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ పెడితే చర్యలు తప్పవనిఅర్బన్ ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. ఆదివారం సాయంత్రం పలువురు పోలీసు సిబ్బందితో కలిసి పలు ప్రధాన రహదారులో ఫుట్ పెట్రోలింగ్ చేపట్టారు. రోడ్డుపై అడ్డంగా వాహనాలు పెట్టిన వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాహనాల రద్దీ అధికమైందని వాహనదారులు రోడ్డుపై ఎక్కడ పడితే నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలని, ఆటోల వారు సైడ్ నిలిపి ప్రజలను ఎక్కించుకోవాలన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ తదితరాలుఎప్పటికపుడు జాగ్రత్తగా చూసుకోవాలని, పోలీసు నిబంధనలు పాటించకపోతే జరిమానా తప్పదన్నారు. అనంతరం పలు ప్రధాన రహదారుల పై రోడ్డు అడ్డంగా పెట్టినతోపుడు బండ్ల వారి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోపలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సీమాంక్ ఆసుపత్రి ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగింపు

**: మానవత్వం చాటిన మానవత అధ్యక్షులు శంకర్‌రెడ్డి**



బద్వేలు అర్బన్, డిసెంబర్01 ప్రభాతవార్త : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రి చుట్టుపక్కలఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను గమనించిన మానవత అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్‌రెడ్డి ఆదివారం జేసీబీ సహాయంతోపూర్తిగా తొలగించి ఆ ప్రాంతానంతా పరిశుభ్రం చేయించారు. అనేక సంవత్సరాలుగా ఆసుపత్రి చుట్టుపక్కల ముళ్లకంప ఉండడం వలన విషపురుగులు కూడా ఎక్కువగా తిరగడంతో కొందరు రాత్రి సమయంలో అక్కడ తిరగాలంటే భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. అత్యంత సుందరీకరణగా అన్ని రకాల వసతులతో ఉన్న సీమాంక్ ప్రబుత్వ ఆసుపత్రి చుట్టూ ముళ్ల కంపలు అధికంగా ఉండడంతో అనేకమంది చూస్తూ పోతున్నారే గాని ఆసుపత్రి యాజమాన్యంగాని, స్థానిక నాయకులు గాని పట్టించుకోకపోవడంతో మానవత్వాన్ని చాటి ముందుకు వచ్చిన మానవతఅధ్యక్షులు శంకర్‌రెడ్డి జేసీబీ సహాయంతో ముళ్ల కంపను తొలగించడంతో పట్టణ ప్రజలు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అక్కడ ముళ్ల కంపను జేసీబీ సహాయంతో సంఘటనను పర్యవేక్షిస్తూ ఇందుకు ముందుకు వచ్చి సహకరించిన శంకర్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్‌కు కూడా మరమ్మతులు చేయించారు. మానవత అధ్యక్షులుగా అనేక సంవత్సరాలుగా శాంతిరథం, ఉచిత ఫ్రీజర్ బాక్స్‌లు అందజేయడంలో ముందుండడమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలకుముందుకు వచ్చి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడంపై పలువురు ప్రజలు ఆయన సేవలను హర్షిస్తున్నారు. సేవ చేయడమే తమలక్ష్యం: ప్రజలకు సేవ చేసేందుకు ఎప్పుడూ ముందుంటాను. అనేక సంవత్సరాలుగా మానవత తరపున ఉచితంగా శాంతిరథం, బాడీ ఫ్రీజర్‌లు అందించడంతో పాటు ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తమ పాఠశాలలో ఉచిత విద్యనందించడం జరుగుతుందని, రాబోయే రోజులలోను మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహణకు సిద్ధం నాగిరెడ్డి శంకర్‌రెడ్డి, సాయివిద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్,

# మబ్బులు తప్ప వర్షం ఏదీ..

## - రైతులను నిరుత్సాహపరుస్తున్న పెంగల్ తుఫాన్



గాలివీడు, డిసెంబర్ 1(ప్రభాతవార్త):
పెంగళ్ తుఫానుపై మండల రైతులు భారీ ఆశలు పెట్టుకొని ఉన్నారు. గత వారం నుంచి బంగాళాఖాతంలో తుఫాను లేచింది. త్వరలోనే తీరం దాటుతుంది. మండలంలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని రైతులు ఆశతో ఎదురుచూశారు. గత మూడు రోజులుగా మబ్బులు, చిరుజల్లులు తప్ప కనీసం ఒక మోతాదులో కూడా వర్షం పడిన దాఖలాలు కనిపించలేదు. రెండు రోజులుగా వర్సం కురుస్తున్నప్పటికీ కేవలం 12 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రైతులందరూ రబీ సీజన్ కోసం తమ భూములను దుక్కులు చేసుకుని వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ తుఫానుతోనైనా కుంటలు, బావులు, చెరువుల్లోకి నీరు చేరతాయని తద్వారా బోరుబావిలో కూడా నీళ్ల చేరి వివిధ రకాల పంటలను సాగు చేసుకోవచ్చని రైతులు ఆశపడ్డారు. కానీ ప్రస్తుతం మండలంలో కురుస్తున్న వర్షపాతం చాలా తక్కువగా ఉండటంతో రైతుల ఆశలన్నీ ఆవిరైపోతున్నాయి. తుఫాను తీరం దాటినా కూడా కనీసం ఇప్పటి వరకు ఒక పదును కూడా పడలేదంటే ఇంకా ఈ తుఫాను వల్ల వర్షం పడదని రైతులు ఆశలు వదులుకున్నారు. ఈ ఏడాదంతా ఎన్ని తుఫాన్లువచ్చినా మండలంలో కనీస వర్షపాతం కూడా నమోదు కాలేదు. మండల వ్యాప్తంగా నీళ్లు లేక చెరువులు, కుంటలు బోసిపోయినాయి. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో బోరుబావులన్నీ ఎండిపోయాయి. పెంగల్ తుఫాను అయినా రైతులను ఆదుకుంటంది అనుకుంటే ఈ తుఫాను వల్ల కూడా వర్షం పడకపోవడంతో రైతులలో నిరుత్సాహం నెలకొన్నది.

## ఎయిడ్స్ రహిత సమాజం అందరి బాధ్యత



వేంపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త ః
ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయడం అందరి బాధ్యత అని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేఖర్ అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి నుండి నాలుగురోడ్ల కూడలి వరకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన, నివారణపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా సమిష్టిగా కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో తాళ్లపల్లె పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ స్వాతిసాయి, డాక్టర్ రామ్మోహన్‌రావు, సుబ్బయ్య, హెచ్ఈ షఫివున్నీసా, ఫకృద్దీన్, ఆంజనేయులు, వెంకట లక్షుమ్మ, ఏఎన్ఎం, ఆశాలు, చైతన్యస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ః ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ప్రిన్సిపల్ డాక్టర్ సి.యోగాంజనేయులు అన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఎనెస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆద్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎయిడ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఓబుళరెడ్డి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులతో తస్మాత్ జాగ్రత్త...

ఖాజీపేట, డిశంబర్ 01, ప్రభాతవార్త: ఎంత అవసరం వచ్చినా మన అవసరాలు మనమే తీర్చుకోవాలి వేరు వ్యక్తుల సహాయం తీసుకోవాల్సి వస్తే తెలిసిన వ్యక్తుల సహాయం మాత్రమే తీసుకోవాలి. ముక్కు మొహం తెలియని వ్యక్తుల సహాయం అసలు తీసుకోకూడదు అన్న ప్రస్తుత కాల నానుడిని నిజం చేస్తూ జరిగిన సంఘటన ఇది.. వివరాల్లోకి వెళితే ఖాజీపేటకు చెందిన రాజుల చెన్నారెడ్డి(75) అనే వ్యక్తి మైదుకూరు రోడ్డులోని గంగిశెట్టి ఇంటి వద్ద ఉండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై వచ్చారు. తాతా నీకు పెన్షన్ వచ్చిందా..తహసీల్దార్ కార్యాలయానికి రా..మేము నీకు పెన్షన్ మంజూరు చేయిస్తాం..మేం పంచాయతీ సిబ్బందిమంటూ బైక్‌పై ఎక్కించుకున్నారు. మైదుకూరు వైపుకి బైక్‌ని వేగంగా పోనిచ్చారు. తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం దాటుకుంటూ వెళ్లడం గమనించిన చెన్నారెడ్డి ఇదేమిటి ఎంపిడీఓ కార్యాలయం దాటిపోయింది కదా అంటూ అడుగగా అతన్ని బెదిరిస్తూ బైక్ పై తీసుకెళ్లారు. భూమాయ్య పల్లె సమీపంలోని పల్లెలకు వెళ్లే రహదారికి మార్గం గుండా వెళ్లి అక్కడ చెన్నారెడ్డిని కిందకు దించి అతని వద్ద ఉన్న బంగారు ఉంగరం, మొబైల్ తీసుకునే ప్రయత్నం చేశారు. చెన్నారెడ్డి గట్టిగా కేకలు వేయడంతో పొలం దగ్గర ఉన్న స్థానికులు పరిగెత్తుకుంటూ అతని వద్దకు వచ్చారు. వారి రాకను చూసి చెన్నారెడ్డిని అక్కడే వదిలేసి గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్‌పై పరారయ్యారు. స్థానికులు చెన్నారెడ్డిని ఏ గ్రామం అంటూ వివరాలు అడిగి తెలుసుకొని క్షేమంగా ఇంటి వద్ద వదిలిపెట్టారు. అడిగితేనే సహాయం చేయని ఈ రోజుల్లో అపరిచిత వ్యక్తుల కోరి సహాయం చేస్తామని వచ్చినప్పుడు ఒకటికి పది మార్లు ఆలోచించాలి. అపరిచిత వ్యక్తులు మీ గురించి సమాచారం అడిగిన ఎవరికి ఇవ్వకండి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు అపరిచితుల బైక్‌పై వెళ్లకండి. తెలిసిన వారైతేనే వెళ్లండి. ఇలాంటి ఘరానా మోసగాళ్లు మన చుట్టూ ఉన్నారు. మోసపోయి, నష్టపోయి పలు కష్టాలని నష్టాలని ఎదుర్కొన్నాక పోలీసుల్ని ఆశ్రయించి న్యాయం అడిగేదానికంటే ముందుగానే జాగ్రత్త పడాలని విజ్ఞుల సూచన.

## ఓబులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



సిద్దవటం, డిసెంబరు 1, ప్రభాతవార్త:
సిద్దవటం మండల కేంద్రమైన గ్రామ శివార్లలో ఉన్న ఓబులమ్మ అమ్మవారికి గ్రామ మహిళలు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాస వారోత్సవాలు సందర్భంగా వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ పాల్గొని అమ్మవారి తతీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అరికట్టేందుకు విస్తృత వాహనాల తనిఖీలు



సిద్దవటం, డిసెంబరు 1, ప్రభాతవార్త:
సిద్దవటం మండలం మాచుపల్లి కడప రహదారిపై శనివారం రాత్రి విస్తృత వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి అక్రమ మద్యం అరికట్టేందుకు రోజు వారి తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశామని అక్రమ మద్యం రవాణా అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకున్నామని ఎక్సైజ్ పరిధి ఒంటిమిట్ట, అట్లూరు, సిద్దవటం మండలాలో తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతాయన్నారు. సర్కిల్ పరిధిలో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠినంగా శిక్షిస్తామని ఇప్పటికే కొన్ని గ్రామాల్లో నిఘా ఉంచామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ దినోత్సవం

కడప లీగల్, డిసెంబరు 1, ప్రభాతవార్త: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శ్రీమతి జి.శ్రీదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్ సూచనల మేరకు లీగల్ డిఫెన్స్ కౌన్సిలింగ్ న్యాయవాదులు మరియు జిల్లా వైద్యశాఖాధికారులు, ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కడప మున్సిపల్ కార్పొరేషన్ నుంచి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి ఎం.శాంత, జిల్లా వైద్యాధికారి డా.నాగరాజు, స్టెప్ సీఈవో శ్రీమతి సాయి గ్రేస్, జిల్లా ఉప వైద్యాధికారి రవిబాబు, ఇతర శాఖల అధికారులు, పారా లీగల్ వాలంటరీలు శ్రీనివాసరావు, రవికుమార్, లక్ష్మీ భవాని, ఎన్జీవోలు, ఏఎన్ఎంలు, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అటెండర్ పద్మావతమ్మ మృతి





సిద్దవటం, డిసెంబరు 1, ప్రభాతవార్త: సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న పద్మావతమ్మ ఆదివారం మృతి చెందారు. ఈమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం కడప ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ పరీక్షించిన వైద్యులు హైదరాబాదుకు తీసుకెళ్లమని చెప్పారు. హైదరాబాదుకు తీసుకెళ్తుండగా ఆదివారం మృతి చెందినట్లు తెలిసింది. ఈ మేరకు మృతదేహాన్ని కడప నగరంలోని మోచంపేటకు తరలించారు. విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది ప్రగాఢ సంతాపం తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.25వేలు అందించనున్నట్లు ఇన్‌ఛార్జి తహసీల్దారు మాధవీలత తెలిపారు.

## కార్తీక మాస బలిజ వనభోజన

## కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అతికారి క్రిష్ణ



సిద్దవటం, డిసెంబరు 1, ప్రభాతవార్త:
కార్తీక మాసం చివరి రోజు కావడంతో కడప నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలంలోని చింతకొమ్మదిన్నె గంగమ్మ గుడి తోపులో బలిజ వనభోజనాల నిర్వహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బలిజలు రాజకీయ శక్తిగా ఎదగాలని అందుకోసం అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నారై చంద్ర, చిన్న వెంకటయ్య, పుత్తా రామచంద్రయ్య, సుధా, మురళీ, పుత్తా శివానంద , రాయల్ గంగయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి ఆధ్యాత్మికత అవసరం



వేంపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త ః మనిషికి ఆధ్యాత్మికత ఎంతో అవసరమని ఎసాయి సేవకులు శివపార్వతి అన్నారు. కార్తీకమాసం సందర్భంగా ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక భక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లకిసేవ, సాయి సచ్చరిత్ర పారాయణం, భజన, దీపారాధన, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. అలాగే భక్తులందరికీ ఆధ్యాత్మికతను, సాయిబాబా బోధనలను శ్రీసాయిసేవకులు శివపార్వతి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి ఎమ్మెల్సీ చేయూత

## – సీఎం సహాయనిధి నుండి రూ.10లక్షలు మంజూరు



పులివెందుల, డిసెంబరు 1, ప్రభాతవార్త ః
శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి చొరవ తీసుకుని చిన్నారి వైద్యానికి రూ.10లక్షలు సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేయించారు. పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ రఫి కుమారుడు బాబా రియాజ్ (10నెలలు) కాలేయం వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రామగోపాల్‌రెడ్డి సీఎం సహాయనిధి నుండి రూ.10లక్షలు మంజూరు చేయించి చిన్నారి తండ్రి మహమ్మద్ రఫికి లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేశారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యుడు రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట వరంలా మారిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు పేదలపాలిట మానవతా దృక్పథంతో వ్యవహరిస్తున్నారన్నారు. పేదలు వైద్యం పొందేందుకు అవసరమయ్యే ఆర్థిక సహాయం పొందేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్సీ హామీఇచ్చారు. అడిగిన వెంటనే తమ చిన్నారికి ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి, సీఎం చంద్రబాబునాయుడుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# గుడి బడి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



దువ్వూరు, డిశంబర్ 01, ప్రభాతవార్త: దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలిసి ఉన్న శ్రీ వారాంజనేయ స్వామి దేవాలయం నందు గుడి బడి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గుడి ఆవరణంలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వద్దిపర్తి పద్మాకర్ అధ్యాత్మిక తత్వవేత్త ఆధ్వర్యంలో ఈ సేవా సంస్థను నెలకొల్పి సేవలు అందిస్తున్నట్లు విశ్రాంత ఉపాధ్యాయులు మూలే రామమునిరెడ్డి తెలిపారు. ఆలయ ఆవరణం నందు పిచ్చి మొక్కలు తొలగించి నీటితో పరిశుభ్రం చేశారు. గతంలో ఈ సేవాసంస్థ ఆధ్వర్యంలో అరుణాచలం, శ్రీశైలం తదితర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు సేవా విభాగం సభ్యులు మాధవి లత, మరికొంత మంది మహిళలు పాల్గొన్నారు.